ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఆరుగురు మావోయిస్టులు లొంగుబాటు




**టి మీడియా, సెప్టెంబర్ 18, కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్‌పిఎఫ్ బెటాలియన్ అధికారులకు నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు సభ్యులు లొంగి పోయారని ఎస్పీ బి. రోహిత్ రాజు గురువారం తెలిపారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయారని తెలిపారు. మావోయిస్ట్ పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతి యుత జీవనం గడపాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో గురువారం లొంగిపోయిన ఆరు మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికీ రూ.25 వేల చొప్పున మొత్తం నగదు రూ.1,50,000లు అందజేశామన్నారు. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత చెక్కుల రూపంలో ఖాతాలో జమ చేస్తామని ఎస్పీ తెలిపారు.

# తెల్లవారుజాము నుండే దందా



- సాండ్ బజార్లో ఇసుక పనికిరాదు
- రేవు లో దళారుల ట్రాక్టర్లు

**టి మీడియా, సెప్టెంబర్ 18,మధిర :పట్టణంలోని రాయపట్నం రేవు నుండి ఇసుక అక్రమ రవాణా గురువారం తెల్లవారుజాము నుండి జరుగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇంద్ర మహిళలకు మిగతా కట్టుబల్లకు మార్కెట్ యార్డ్ లో చవకగా సాండ్ బజార్ ఓపెన్ చేసినప్పటికీ ఇసుక దందా యాదృచ్ఛికంగా జరగడం పలు అనుమానాలకు దావితీస్తుంది. ముఖ్యంగా కూపన్ లేకుండా తెల్లవారుజామున నుండి పలు ట్రాక్టర్లు రేవు నుంచి ఇసుక అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులకు తెలుసా తెలియదా అనేక అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి.**

పలుమార్లు ఇసుక అక్రమ రవాణాపై కంప్లైంట్ లు ఇచ్చినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరగడం వెనుక కారణాలు లేవా ఇంకేమైనా ఉన్నాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి కూపన్ లేకుండా తిరుగుతున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లను సీజేసి భారీ జరిమానా విధించి మరొకసారి అక్రమ ఇసుక రవాణా చేయాలంటే భయపడే విధంగా చర్య ఉండాలని పోలీస్ శాఖ వారిని మైనింగ్ శాఖా వారిని తాసిల్దార్ వారిని కోరుకుంటున్నారు.

**ఇసుక రీచ్ ను పరిశీలించిన అధికారులు మున్సిపల్ కమిషనర్ మధిర టౌన్ ఎస్ఐ.ఎం కిషోర్ ..కుమార్**

ఇసుక రీచ్‌ను పరిశీలించి కూపన్ చెక్ చేసి.అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కేసు నమోదు చేస్తామని తెలిపారు..



**చింతకాని మండలం చిన్నచిన్నమండవ మున్నేటిని సందర్శించిన మైనింగ్ రెవెన్యూ, పోలీసు అధికారు లు .**

లంకాధిపతులను అక్రమవసూళ్లను అడ్డుకట్ట వేసేందుకు తగుచర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అదేవిధంగా మున్నేటిలో పాస్ బుక్కులు ఉన్నాయంటూ ఇందిరమ్మ కోపన్లతో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను బెదిరించి నాకు పాస్బుక్ ఉంది నా చేలోకి రావాలి అంటే మీరు నాకు వెయ్యి రూపాయలు ఇవ్వాలి లేదంటే గేటుకు తాళం వేస్తా నా గేటు కి సీసీ కెమెరాలు ఉన్నాయి. నేను దళితులను పెట్టి కేసులు పెట్టిస్తా అని బెదిరించి వాళ్లకి రోజువారి కూలీ వెయ్యి రూపాయలు ఇచ్చి వాళ్లని తన కనుసైగల్లో మలుపుకొని ఎవరు మాట్లాడితే

మిగతా 3లో



## ముందు నీ ఇంటిని, పార్టీని చక్కబెట్టుకో

### -కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- మూడున్నరేళ్ల తర్వాత యక్కడో ఉంటావో తెలీదు

**టి మీడియా, సెప్టెంబర్ 18,ఏదులాపురం మున్సిపాలిటీ :** "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో

మిగతా 3లో

# సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు

- సింగరేణి ప్రభావిత ప్రాంతాలకి డీఎంఎఫ్టీ నిధులు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**టి మీడియా, సెప్టెంబర్ 18,సత్తుపల్లి**

:సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని



అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి

మిగతా 3లో

## సమన్వయంతో పని చేయాలి

- సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేదలకు చేరాలి
- ప్రభుత్వ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే

**టి మీడియా, సెప్టెంబర్ 18, పినపాక ప్రతినిధి**

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందేలా పనిచేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం సింగరేణి ఇల్లందు క్లబ్‌లో మణుగూరు మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. 32 శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్యను తలెత్తకుండా చూడాలన్నారు. శంకుస్థాపన చేసిన ప్రభుత్వ పథకాలను వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరారు.



## మంత్రి పొంగులేటి ని కలిసి లారీ ఓనర్స్ అసోసియేషన్

**టీ మీడియా, సెప్టెంబర్18, ముదిగొండ** :మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఖమ్మం రూరల్ ఏదులాపురం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన ముదిగొండ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రుద్రగౌని మాధవరావు గౌడ్,సెక్రెటరీ వల్లభనేని సాయి చరణ్, ట్రెజరీ ఎమ్ శ్రీనివాస్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని, పాత లారీలకు గ్రీన్‌ట్యాక్స్ తగ్గించాలని,పంచాయతీ, మున్సిపల్ పరిధిలో లారీల రవాణా రుసుము లేకుండా చూడాలని కోరారు.



## మహిళల ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సు

**టి మీడియా, సెప్టెంబర్ 18, పినపాకప్రతినిధి** :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్థ్య నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ( మహిళల ఆరోగ్యం – కుటుంబ శ్రేయస్సు) గురువారం అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడు బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయని అన్నారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు సేవలు అందించారు. ముఖ్యంగా అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి మోహన్ ఎండి, ఆయుర్వేద వైద్యురాలు అరుణ, సూపర్వైజర్ పుష్పవతి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పంచాయితీ కార్మికుల జీతాలు చెల్లించాలి

**-డిపిఓ కు వినతిపత్రం**

**టి మీడియా, సెప్టెంబర్ 18,పినపాక ప్రతినిధి:**
గ్రామ పంచాయతీ కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు రాబోయే దసరా పండుగ లోగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం డిపిఓ కు వినతి పత్రం అందజేశారు. అందులో గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 51 జీవోను రద్దు చేయాలని, వేతనాలు చెల్లించాలని, జిల్లాలో ఆన్ లైన్లో పేరు లేని వారిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని, 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం సిబ్బందిని నియమించాలని తదితర డిమాండ్లతో డిపిఓ కార్యాలయంలో ఏవో రమణారావుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, యేదెల్లి శ్రీను, సిహెచ్ శ్రీనివాసరావు, తాండ్ర రవి, వంక మధు, తాటి నరసింహారావు, సున్నం శ్రీను, ఇస్లావత్ రాజు, వంకా పృధ్వి, పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా వైరా రహదారి..

**-ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకోలు**





**టీ మీడియా ,సెప్టెంబర్ 18, కొణిజర్ల** :వైరా నియోజకవర్గ కేంద్రానికి ఆనుకోని వున కొణిజర్ల వైరా జాతీయ రహదారి గజానికో గుంత పడి..గోతులుగా మారి అత్యంత అధ్వానంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన దుస్థితి దాపరించినా సందంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకుని పాపాన పోవడం లేదని వాహనదారులు,ప్రజలు వాపోతూ, గుంతలు పూడ్చండి మహా ప్రబో అనివేడుకొంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇదే నియోజకవర్గ పరిధిలో ఎక్కడ చూసినా రహదారులు గుంతల మయమౌడంతో ప్రయాణం చేయాలంటే నిత్యం నరకమే కనపడుతున్న దుస్థితి లేకపోలేదు. ఇలా ఎక్కడ చూసినా రహదారులు గుంతలమై రోడ్లు కంకర తేలడంతో వాహనాదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అసలే ఖమ్మం నుంచి వైరా వెళుతున్న ఈ రోడ్డు నిత్యం ట్రాఫిక్ తో రోడ్డు దాటాలంటే ప్రశ్నార్ధకమే. కాగా ఇదే రోడ్డులో ట్రాఫిక్ తో నిత్యం ఏదో ఒక యాక్సిడెంట్ జరుగుతూ ఉండడంకి తోడు మండల పరిధిలోని కొణిజర్ల పోలీస్ స్టేషన్ నుంచి వైరా వరకు, పల్లిపాడు ఏన్కూరు రోడ్డు మోకాలు లోతు గుంతలు పడి,ఇట్టి రహదారిపై నుంచి వెళ్లే హనాదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయాల్లో ప్రయాణం కొనసాగించాలంటే కష్టప్రయాసే.ఇలా గుంతలతో ప్రమాదాల చోటుచేసుకొని అనేక మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తున్న దుస్థితి దాపరించింది. ఇదే విషయంపై పలు పత్రికల్లో ప్రచురించినా సంబంధిత అధికారులు నిమ్మకు నిరూఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనేది ప్రజల విమర్శ.ఇదే విషయాన్ని పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలు విన్నవించినా, పట్టించుకోవడం లేదని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుత్తులు పడినరోడ్లకు మరమత్తులు చేయాలని పలువురు, ప్రజలు వాహనదారులు కొతునారు. ఈ రహదారి గుండా వైరా మధిర ఏన్కూరు, భద్రాచలం, సత్తుపల్లి అనేక ప్రాంతాలకు ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం వేలాది వాహనదరులు వెళ్తూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తక్షణమే అధికారులను స్పందించి రోడ్లుకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి మెరుగైన ప్రజా రవాణాకు కృషి చేయాలని. ప్రజలు,వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నా



## ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ

**టి మీడియా, సెప్టెంబర్ 18, పినపాక ప్రతినిధి:**మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,2006 వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకాన్ని ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముందు చూపుతో ప్రవేశపెట్టారని, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధంగా ఈ యొక్క పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి 307 రూపాయలు వర్తిస్తాయని,15 రోజుల్లో మీ యొక్క ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలిపారు. మండల వ్యాప్తంగా 12 లక్షల రూపాయల విలువైన పనిముట్లు 701 టీముల 3503 మంది ఉపాధి కూలీలు అందుకుంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులను పూర్తి చేసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్ , ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంపీఓ వెంకటేశ్వర్లు , ఏ పీ ఓ ఉదయశ్రీ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్సీ సాంకేతికత తో విద్యభోధన

**గిరిజన శాఖ ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణా**

**టీ మీడియా, సెప్టెంబర్ 18,సింగరేణి(కారేపల్లి) :**



గిరిజన సంక్షేమ శాఖ పరిధి పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీటీడబ్ల్యూ ఎన్.విజయలక్ష్మి, ఏసీఎంవో ఎల్.రాములు అన్నారు. ఏఐ తో విద్యభోధనలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీటీడబ్ల్యూ, ఏసీఎంవో లు మాట్లాడుతూ విద్య బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం,అవశ్యకతనువారు వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ పై నైపుణ్యత సాధించి తరగతి గదిలో అమలు పరచాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఏఐపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం పూర్తి అయిందన్నారు.ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు జే. గోపి, ఎస్.రమేష్, బి.బాల లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు బీ.ధర్మా,జీ. నాగరాజు,టీ.వెంకటరమణ, ఉపాధ్యాయులుఎం.బావు సింగ్,బీ.రాందాస్,భానుచందర్, రవి, సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

**ఎంపీడివో కు డీవైఎఫ్ఐ వినతిపత్రం**

**టీ మీడియా, సెప్టెంబర్ 18, సింగరేణి (కారేపల్లి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, పింఛన్ పైకం పెంచాలని కారేపల్లి మండల డీవైఎఫ్ఐ కమిటీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారు ఎందరో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పింఛన్లు పైకం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదన్నారు. అశక్తులైన పేదలకు అసరా గా పింఛన్లు ఉంటాయని వాటిని మంజూరు చేయాలన్నారు. యువత, పేదల సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అదెర్ల నాగార్జున, అదెర్ల నాగరాజు, గజ్జల సంపత్, మిట్ట గనుకుల సాంబ, చినుముల కమలాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమ్మె

**టీ మీడియా, సెప్టెంబర్ 18, సింగరేణి (కారేపల్లి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురువారం కు 7వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల వర్కర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు బమ్మల అనంతరాములు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. అందోళన చేసిన ప్రతి సారి హామీ ఇవ్వటం అమలుకు నోచుకోక పోవటం జరుగుతుందన్నారు. సమ్మె 7వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం చొరవ తీసుకోక పోవటం కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. సమస్యలు సాధించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు నందియా, మాతృ, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, నాగయ్య, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



